**YOUTH RED CROSS STUDY CUM TRAINING CAMP-02.05.2025 TO 05.05.2025**

Indian Red Cross Society organised Training camp on YOUTH RED CROSS STUDY CUM TRAINING CAMP from 2.5.2025 to 05.05.2025 at Aditya Degree College, Kakinada. Our KBN College Red Ribbon Club students . P.S.R.N.VASU & P.ANIL participated in the programme on behalf of NTR District. Sri Y.D.Rama Rao Garu, A.P. RED CROSS State Branch CHAIRMAN appreciated all the participants of various districts. In the 4 day Training Camp awareness takes place Various Activities like Surya Namaskaras, Yoga Vinyasas, and awareness about Youth Red Cross, Cyber Security, Disaster Management, Environment Protection, Road and Traffic Rules, Drug Abuse, Blood Donation, soft skills etc. Also conducted Field trip to old age homes, red cross blood bank, boys disabled school, red cross service to Kakinada port etc. In the last day the certificate distribution takes place followed by feedback. Our participant students expressed their happiness in their participated.

















Indian Red Cross Society
Andhra Pradesh State Branch & Kakinada District Branch

Youth Red Cross

Certificate of Participation

This is to certify that Mr./Ms. P.S.R.N.VASU YRC The College of N.T.R District has participated in the YOUTH REDCROSS STUDY - CUM - TRAINING CAMP Hosted By Aditya Educational Institutions, Kakinada from 2nd to 5th of May 2025.

AK PARIDA I.A.S (RTD.)
General Secretary & C.E.O
IRCS APSB

Y.D Rama Rao
Chairman
IRCS APSB



Indian Red Cross Society
Andhra Pradesh State Branch & Kakinada District Branch

Youth Red Cross

Certificate of Participation

This is to certify that Mr./Ms. P.ANIL YRC The College of N.T.R District has participated in the YOUTH REDCROSS STUDY - CUM - TRAINING CAMP Hosted By Aditya Educational Institutions, Kakinada from 2nd to 5th of May 2025.

AK PARIDA I.A.S (RTD.)
General Secretary & C.E.O
IRCS APSB

Y.D Rama Rao
Chairman
IRCS APSB






epaper.eenadu.net

# యువభారతం.. నవరాగం..

గాంధీనగర్, న్యూస్‌టుడే: అంతా ఉరుకుల పరుగుల జీవితం. ఎవరికి వారే యమునా తీరే.. పక్కవారి గురించి ఆలోచించే తీరికే ఉండట్లేదు. ఇలాంటి పరిస్థితుల్లోనూ కొంతమంది విశేషంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అలాంటి వాటిలో రెడ్‌క్రాస్‌ది ప్రత్యేక స్థానం. దేశవిదేశాల్లో సేవలు అందిస్తూ పలు అంతర్జాతీయ పురస్కారాలు సొంతం చేసుకుంది. రాష్ట్ర రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో యూత్ వింగ్ వాలంటీర్లకు కాకినాడలో ఇటీవల శిక్షణ ఇచ్చారు. వివిధ జిల్లాలకు చెందిన 63 మంది పాల్గొన్నారు. ఇందులో వీరికి విభిన్న అంశాలపై శిక్షణ ఇచ్చారు. నేడు 'రెడ్‌క్రాస్ డే' సందర్భంగా పలువురు తమ అభిప్రాయాలు పంచుకున్నారిలా..



యోగాసనాలు నేర్చుకుంటున్న రెడ్‌క్రాస్ వాలంటీర్లు

## అవగాహనకు అవసరం..



రెడ్‌క్రాస్ రాష్ట్ర ఛైర్మన్ వైడీ రామారావు తొలిసారిగా రాష్ట్రంలో ఇలాంటి శిబిరం నిర్వహించడం అభినందనీయం. శిక్షణలో సీపీఆర్ చేయడం, అత్యవసర ప్రాథమిక చికిత్స చేయడం వంటి అంశాలు నేర్పారు. భవిష్యత్తును తీర్చిదిద్దుకునే క్రమంలో సాఫ్ట్ స్కిల్స్, టెక్నికల్ స్కిల్స్ గురించి వివరించారు. ఇలాంటి వాటితో అవగాహన పెరుగుతుంది.

**- మమత**

## ఎంతో ప్రత్యేకం..



సాధారణంగా శిక్షణ అంటే ఒక గదిలో కూర్చోబెట్టి చెప్తారు. కానీ ఇది అలా కాదు.. మమ్మల్ని అనాథ, వృద్ధ ఆశ్రమాలు, రక్తనిధి కేంద్రాలు, వసతి గృహాలు ఇలా క్షేత్రస్థాయిలో చాలా ప్రదేశాలకు తీసుకెళ్లారు. ఒక్క పలకరింపు కోసం ఎంతోమంది వృద్ధులు ఎదురుచూస్తుండటం నన్ను కలచివేసింది. యువత ఇలాంటి కార్యక్రమాలకు తప్పకుండా హాజరు కావాలి.

**- సీహెచ్.మౌనిక**

## కొత్త విషయాలు తెలిశాయి..



రెడ్‌క్రాస్ అంటే అందరూ బ్లడ్‌బ్యాంక్ అనే అనుకుంటారు. కానీ దీని పరిధిలో యోగా సెంటర్, మహిళలకు వృత్తి శిక్షణలు, వృద్ధాశ్రమాలు, తలసేమియా, ఆరోగ్య కేంద్రాలు వంటివి ఎన్నో ఉన్నాయి. యువత ఇలాంటి వాటిలో పాల్గొనడం ద్వారా ఎన్నో విషయాలు నేర్చుకోవచ్చు. పదిమందికి సేవ చేయాలనుకోవడం గొప్ప సంకల్పం.

**-కె.నాగేశ్వరి**

## అడవికి వెళ్లాం..



మా కళాశాల తరఫున నన్ను ఎంపిక చేశారు. తొలుత నాకు ఏం తెలియదు. శిక్షణలో చాలా కొత్త విషయాలు తెలిశాయి. తరగతులతో పాటు క్షేత్రస్థాయికి తీసుకెళ్లారు. పర్యావరణ పరిరక్షణపై అవగాహనకు మడ అడవులకు వెళ్లాం. భూగర్భజలాలకు, భూమికి మడ వనాలు దన్నుగా నిలుస్తున్నట్లు తెలుసుకున్నాం. వీటికి సంబంధించి చాలా కొత్త విషయాలు చెప్పారు.

**- పీఎస్ఆర్ఎన్ వాసు**

Date : 08/05/2025 EditionName : ANDHRA PRADESH( KAKINADA ) PageNo :